# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 17 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 306 | పేజీలు 07 | వెల : 6/-


ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

పన్ను ఎగవేతలపై కఠిన చర్యలు తీసుకోండి

మద్యం అమ్మకాలు పెరిగినా ఆదాయం ఎందుకు తగ్గుతోంది?

స్థిరాస్థి ధరలు పెరిగినా ఆస్థాయిలో రాబడి రావడంలేదెందుకు?

భూముల మార్కెట్ ధరలు సవరించండి

ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## వాణిజ్య పన్నుల శాఖలో

# అవినీతిని అరికట్టండి!

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ పెంపుపై అన్ని విభాగాలు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వాణిజ్య పన్నులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. గతేడాది వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ఈ సందర్భంగా ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెల లక్ష్యాన్ని నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయం పెంచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆదాయం పెంచేందుకు క్షేత్ర స్థాయిలో నిత్యం తనిఖీలు, ఆడిటింగ్ చేయాలని పేర్కొన్నారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా వ్యవహరించాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావతం కావద్దని, జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరి ంచాలని అధికారులను హెచ్చరించారు. గతేడాది ఎన్నికల సీజన్లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి గల కారణాలపై సీఎం ఆరా తీశారు. మద్యం, ఇసుక, అక్రమ రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భూములు, స్థిరాస్తుల ధరలు భారీగా పెరిగినా, అదే స్థాయిలో రెవెన్యూ ఆదాయం ఎందుకు పెరగడంలేదని ఈ సందర్భంగా సీఎం అధికారులను ప్రశించారు. గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచిందనీ, ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉన్న నేపథ్యంలో తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్మెంట్లు వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారించి నిబంధనల ప్రకారం పెంచాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న స్టాంప్ డ్యూటీ కూడా అధ్యయనం చేయాలని సీఎం పేర్కొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరతను అధిగమించడంతో పాటు సొంత భవనాలు లేని వాటికి మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని ఆదేశించారు. అధికారులు కలిసి కట్టుగా సర్కార్ ఆదాయాన్ని పెంచేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో కుండపోత

# భారీగా ట్రాఫిక్ జామ్

- చెరువులను తలపించిన రోడ్లు కొట్టుకుపోయిన వాహనాలు
- జిల్లాల్లో తడిసిన ధాన్యం.. నగరం.. అతలాకుతలం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొట్టింది. గురువారం సాయంత్రం గంటపాటు కురిసిన వర్షానికి నగరం అతలాకుతలమైంది. పలుచోట్ల నాలాలు, మ్యాన్ హౌల్స్ పొంగి పొర్లాయి. మోకాలిలోతు నీరు చేరడంతో రహదారులపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని స్టీల్ బ్రిడ్జితోపాటు పంజాగుట్ట, బేగంపేట వద్ద రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్ డివిజన్‌లోని ఉదయనగర్ కాలనీలో నాలా స్లాబ్ కొట్టుకుపోయింది. వరద ఉధృతికి అదే ప్రాంతంలో ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. వెంటనే అప్రమత్తమైన జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా 9.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

### కొట్టుకుపోయిన రోడ్లు, కూలిన నాలా కప్పులు

బంజారాహిల్స్‌లోని రోడ్ నం.9, 11లో వరద ఉధృతికి నాలా పై కప్పు కొట్టుకుపోయింది. దాంతో ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. బల్కంపేటలో రైల్వే అండర్‌పాస్ కింద వరద నీటిలో కారు మునిగిపోయింది. మలక్‌పేట రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద నీరు నిలిచిపోయింది. రైల్వే అండర్‌పాస్ కిందకు నీరు చేరడంతో దిల్‌సుఖ్‌నగర్ కోఠి మార్గంలో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. కోఠి, చాదర్‌ఘాట్, మలక్‌పేట ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గచ్చిబౌలి, బయో డైవర్సిటీ, ఐకియా, విప్రో జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, రోడ్డు నంబర్ 45, బేగంపేట, పంజాగుట్ట సహా పలు చోట్ల భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. మాదాపూర్ నెక్టార్ గార్డెన్, శిల్పారామం సైబర్ గేట్ వే రోడ్లపై వరద నీరు నిలిచిపోయింది.

### అప్రమత్తం చేసిన బల్దియా

జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ నగరంలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, నేలకొరిగిన వక్షాలను తొలగించాలని జోనల్ కమిషనర్లను, డీసీలను ఆదేశించారు. డీఆర్ఎఫ్ బృందాల చర్యల కోసం 040-21111111 లేదా 9000113667 నెంబర్లను సంప్రదించొచ్చని తెలిపారు.

## టీఎస్ స్థానంలో టీజీ

తెలంగాణ వాహనాల రాష్ట కోడ్ మార్పు

గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్రం





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లలో రాష్ట్ర కోడ్‌గా టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ ప్రచురించిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఇక నుంచి రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్‌లో రాష్ట్ర కోడ్‌ను టీజీ పేరుతో ఉండే విధంగా రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. నోటిఫికేషన్ ప్రకారం, సీరియల్ నంబర్ 29-ఏ, టీఎస్ కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కోసం వాహనాలపై రిజిస్ట్రేషన్ గుర్తు టీజీగా సవరించారు.

## ఎండలు ఫుల్

## బీర్లు నిల్

## బెల్ట్ షాపుల్లో ఫుల్



3లో..

కళ్ళల్లోనే ధాన్యం రైతుల కళ్ళలో దైన్యం

అకాల వర్షానికి కొట్టుకపోతున్న ధాన్యం

లోడింగ్ కాక కుప్పల వద్ద రైతుల పడిగాపులు

రైతులకు తప్పని తిప్పలు

ఇదేనా రైతు ప్రభుత్వం

ప్రభుత్వంపై మండిపడుతున్న రైతులు

## అన్నదాతకు

# అరిగోస..





టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

అన్నదాతకు అరిగోస తప్పేలా లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి కళ్ళల్లో ఉన్న వరి దాన్యం తడిసి ముద్దయి కొట్టుకపోవడంతో రైతులకు కన్నీళు మిగిలాయి. బిక్కనూర్ మండలం పెద్ద మల్లరెడ్డి గ్రామంలోని రైతుల వరి ధాన్యం గురువారం కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దయింది. పంట పండించడం ఒక ఎత్తు అమ్మడం మరోకేత్తు. రైతులు వరి కోసి ధాన్యాన్ని వారం, పది రోజులుగా కళ్ళల్లో ఉండగా ఎండకు ఎండుతూ వానకు నానుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. లోడింగ్ కాక కుప్పల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దవ్వ డంతో రైతులు బోరున విలపిస్తున్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఎలక్షన్ల మీద ఉన్న సోయి రైతుల మీద లేదని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల గోస చూసి కొనుగోలను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
17-05-2024
2

# మైనర్ బాలిక కు అబార్షన్ చేసిన ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలానికి చెందిన ఓ మైనర్ బాలికకు అబార్షన్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బోధన్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మైనర్ బాలికకు అబార్షన్ చేసిన కేసులో ఆస్పత్రి వైద్యున్ని పట్టణ పోలీసులు విచారించినట్లు తెలిసింది. ఇటీవల బోధన్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలిక సాలూర మండలానికి చెందిన యువకుని చేతిలో మోసానికి గురై గర్భం దాల్చింది. సదరు బాలిక తల్లిదండ్రులు తప్పనిసరి పరిస్థితుల్లో గర్భస్రావం నిమిత్తం ప్రభుత్వాసుపత్రిని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వాసుపత్రి వైద్యులు గర్భస్రావానికి నిరాకరించడంతో వారు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి సిఫార్సు చేశారు. కానీ సదరు బాలిక తల్లిదండ్రులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లకుండా బోధన్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించిన్నట్లు తెలిసింది. అబార్షన్ అయిన అనంతరం కొందరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక గర్భం దాల్చడానికి కారణమైన యువకుడిని పోలీసులు పోక్సో, అట్రాసిటీ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరెస్టు చేసి ఆ యువకుడిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. తదుపరి కేసు విచారణలో భాగంగా అబార్షన్ చేసిన విషయం బయటపడడంతో వైద్యుడిని సైతం పోలీసులు విచారించినట్లు తెలుస్తోంది. సదరు ప్రైవేట్ వైద్యుడు దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ తమ ఆసుపత్రిలో అబార్షన్లు చేయడానికి వెనుకాడడంలేదనే అంశం వెలుగు చూసింది. అర్హత లేని సిబ్బందిని ఆసుపత్రిలో పనికి పెట్టుకుని ఇటు వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. సదరు ప్రైవేట్ ఆసుపత్రిపై ఎన్నో ఫిర్యాదులు వస్తున్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆసుపత్రి వైద్యునిపై ఎన్నో ఏళ్లుగా ఆరోపణలు ఉన్న పట్టించుకున్న దాఖలాలు లేవు. సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసు కోకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు ఇటువంటి చర్యలను మానుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సమాజంతో కలిసి డెంగ్యూను నియంత్రిద్దాం

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం



డెంగ్యూ వ్యాధి నివారణ కోసం సమాజంతో కలిసి పని చేద్దామని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలోని జాతీయ కీటకం జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఆర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా స్థాయి జాతీయ డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హాజరై ఈ రాలిని జండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీలో డెంగ్యూ వ్యాధి నియంత్రణకు సంబంధించన నినాదాలతో వీధుల గుండా కొనసాగి వచ్చి మరల పట్టణ ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ వ్యాధి పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డాక్టర్ దుకారాం రాథోడ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయస్థాయిలో కేంద్రం ఇచ్చిన నినాదం సమాజంతో కలిసి డెంగిని నియంత్రిద్దాం అని అన్నారు. మూడు దోమల ద్వారా ఐదు రకాల వ్యాధులు వ్యాపిస్తున్నా యని అందులో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మెదడువాపు, బోదకాలు అని అన్నారు. కానీ జిల్లాలో గత సంవత్సరం ఈ నెల వరకు నమోదైన కేసుల కంటే ఈ సంవత్సరం తక్కువగా కేవలం 115 డెంగి వ్యాధి కేసులు నమోదు అయినవని తెలిపారు. దీనికి కారణం పరిసరాల పరిశుభ్రత పాటించడం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే ను నిర్వహించడం, రక్తపూతల సేకరణ ఇలాంటి కార్యక్ర మాలు క్షేత్రస్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలు, పర్యవేక్షక సిబ్బం ది విస్తృతంగా నిర్వహించడం ద్వారానే సాధ్యమైందన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా, చూసుకోవాలని, వ్యక్తిగతగా కుటుంబ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలను వాడడం, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాల్లో నీటి నిలువని లేకుండా చూసు కోవడం, ఒకసారి వాడి పడేసిన ప్లాస్టిక్ సంచులు, కప్పులు, టైర్లు, పాత బకెట్లు, తొట్లు, కొబ్బరి బొండాలు, లాంటి వాటిలో నీటి నిలువ లేకుండా శుభ్రపరుచుకోవడం, వాటిని తొలగించడం వంటి అంశాలను పాటించాలన్నారు. అదే విధంగా నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్, వినియోగించడం ఇలాంటివి చేయాలని, అదేవిధంగా సమాజ పరంగా తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో ము రుగునీటి నిలవాలని లేకుండా చూసుకోవడం, తొలగించడం, వ్యాధులు ప్రబలినప్పుడు స్థానిక ఆశ, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించడం లాంటివి చేయాలన్నారు.

ప్రభుత్వ పరంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రతి ఇంటింటిని సందర్శించి జ్వరంతో బాధపడే వ్యాధిగ్రస్తుల్ని గుర్తించి వారికి వెంటనే చికిత్స అందించడం, డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తెలియ జేయడం, నిరంతరం అవగాహన కలిగించడం, రక్తపూతల సేకరణ, సమయానికి చికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉంచడం లాంటివి జిల్లాలో విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. డెంగ్యూ వ్యాధి ఈడిస్ ఈజిప్షన్ టైగర్ దోమ కాటు వల్ల వ్యాపిస్తుందని, వ్యాధి లక్షణాలుగా తీవ్రమైన జ్వరము, తలనొప్పి, పంతులు, విరేచనాలు, కండరాలను నొప్పులు, రక్త విరోచనాలు, రక్తస్రావం కావడం, ప్లేట్లెట్లు తగ్గిపోవడం, కనుపాప వెనుక భాగంలో నొప్పి, రక్తంతో కూడిన మలం, మూత్రం, చర్మంపై ఎర్రటి దద్దుర్లు లాంటి లక్షణాలు ఉ ంటాయని, డెంగి ప్రధానంగా డెంగ్యూ ఫీవర్, డెంగీ హేమరేజ్ ఫేవర్, డెంగ్యూ షాక్ సిండ్రోమ్ లాంటి మూడు ప్రధాన స్థాయిల్లో తీవ్రతను బట్టి ఉంటుందన్నారు. ఏ జ్వరంలో అయినా ప్లేట్లెట్స్ సంఖ్య తగ్గుతుందని కావున వ్యాధిగ్రస్తులు ఎవరు భయందోనాలకు గురి కావద్దని, మన ఇంట్లో ఉన్న ద్రవపదార్థాలను విస్తృతంగా తీసుకుంటూ కొబ్బరి నీళ్ళు, మజ్జిగ, ద్రవరూపంలో ఆహారాన్ని తీసుకొని పారాసెటమాల్ వేసుకుంటూ విశ్రాంతి తీసుకోవడం ద్వారా దీని తీవ్రతను తగ్గించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సామ్రాట్ యాదవ్ మాట్లాడుతూ డెంగ్యూ సంబంధించిన వ్యాధి లక్షణాలు ప్రస్తుతం ఎలాంటి డెంగ్యూ వ్యాధి నియంత్రణ చర్యలు చేపడుతున్నదీ వివరించారు. అసిస్టెంట్ మలేరియా అధికారి షేక్ సలీం, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ శంకర్, ముక్త్యార్ హమ్మద్, పర్యవే క్షకురాలు శ్యామల, స్వామి, శ్రీనివాస్, షాదుల్లా వెంకటేష్ అనిత, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్వింటాల్ కు ఇస్తానన్న రూ. 500ల బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారు

**అన్ని రకాల వడ్లకు బోనస్ వర్తింపజేయాలి**

**నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రైతు పండించిన పంటలోని ధాన్యాన్ని క్వింటాలుకు రూ.500లు ఇవ్వకుండా ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని నగర మేయర్ దండు నీతూ కిరణ్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్ లో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలకు ముందు వడ్లకు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన తెల్లారి నుంచి కేవలం సన్న వడ్లకు మాత్రమే బొనస్ ఇస్తామని రైతులను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలో 90 శాతం రైతుల దొడ్డు వడ్లనే పండిస్తారని, ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇలా నిర్ణయించడం ఏంటనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని అన్ని రకాలుగా మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహించారు. బోనస్ ఇచ్చే వరకు రైతుల పక్షాన బీ ఆర్ ఎస్ పార్టీ కొట్లాడుతుందని హెచ్చరించారు. అకాల వర్షానికి తడిచిన ప్రతి గింజను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మేయర్ డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు అండగా నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎద్దేడిచిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం మంచిది కాదని తెలిపారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఉండదంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ దాదన్న విట్టల్ రావు, పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, బిసి సెల్ ప్రెసిడెంట్ గాండ్ల లింగం, ఎస్సి సెల్ అధ్య క్షుడు నీలగిరి రాజు, ఎనుగందుల మురళి, చింతకాయల రాజు, సీతారాం, ప్యాట సంతోష్, జుంబరాతి గంగామణి, తెలంగాణ శంకర్, మాజీ కార్పొరేట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే భౌతిక దాడులకు దిగుతాం

**ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం హెచ్చరిక**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

జిల్లా వ్యాప్తంగా నెలకొన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో సంబంధిత యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే భౌతిక దాడులు చేసేందుకు ఏమాత్రం వెనకాడబోమని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం హెచ్చరించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అడ్మిషన్ల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, కొన్ని పాఠశాలలు డొనేషన్లు వసూలు చేస్తున్నారని, ఈ విధంగా మోసపూరితంగా వసూలు చేస్తున్న విద్యాసంస్థల పై ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం దృష్టికి వస్తే మాత్రం ఆయా పాఠశాల పై భౌతిక దాడులకు దిగుతామని ఆయన అన్నారు. విద్యాశాఖ అధికారులు డొనేషన్లు వసూలు చేస్తున్న పాఠశాల పైన స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ నుంచి అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్న పాఠశాల పైన విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఆయా పాఠశాల పైన చర్యలు తీసుకొని ఆ విద్య సంస్థ యజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు కుషాల్, నవీన్, వంశీ పాల్గొన్నారు.

# మురికి నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఉప వైద్యురాలు విద్య..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఇంటి పరిసరాలలో మురికి నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా ఉప వైద్యురాలు విద్య సూచించారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్, హెల్త్ ఆఫీసర్ విద్య బోధన్ పట్టణంలోని పాన్ గల్లి అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి తగు చర్యలను తీసుకోవాలని సూచించారు. అనుమానిత కేసులను రక్త పరీక్ష నిమిత్తమై పంపాలని తెలిపారు. ఖాళీ సీసాలు, కొబ్బరి బోండాలు, టైర్లు మొదలైన వాటిలో నీరు నిలవకుండా చూడాలని చెప్పారు. పట్టణంలో నీరు నిలువ ఉండే ప్రదేశా లను గుర్తించి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సిబ్బందికి ఆదేశించారు. ఇంటింటికి తిరిగి డెంగీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆరోగ్య, ఆశ కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సమత, మెడికల్ ఆఫీసర్ పాన్ గల్లి ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు సన్మానం

**ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు భోజన వసతి సౌకర్యాలు కల్పించడం పట్ల కృతజ్ఞతలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, విజయవం తంగా నిర్వహించినందుకు, ఎన్నికల విధులు నిర్వర్తించిన జిల్లా ఉద్యోగుల పట్ల ప్రత్యేక చొరవతో అన్ని రకాల వసతులతో పాటు, భోజన సదుపాయాలు కల్పించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అత్యంత కృషి చేసిన జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతును జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంఘం అమృత్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి దేవి సింగ్, సలహాదారుడు ఆకుల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పురుషోత్తం, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, సత్యం, ఉమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల పూర్తయిన అనంతరం మొదటిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు కమ్మర్పల్లి మండల కమిటీ అధ్యక్షుడు సుంకేట రవి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జిల్లా కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా రమేష్ గౌడ్, లక్ష్మణ్ చారి**

**అన్ని వర్గాల కార్మికులకు ఐఎన్టియుసి అండగా ఉంటుందని హామీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిజామాబాద్ జిల్లా కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా ఎన్. రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా డి. లక్ష్మణ్ చారి తో పాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రమేష్ గౌడ్ తెలిపారు. జాతీయ అధ్యక్షుడు జి. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజులలో ఐఎన్టియుసినీ బలేపేతం చేస్తామని నిజామాబాద్ జిల్లా ఐఎన్టీయూసీ కమిటీ తరప ున ఆయన తెలిపారు. అదేవిధంగా అన్ని రంగాల్లోని కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యతతో ఐఎన్టీయూసీ ద్వారా పోరాటం చేస్తామన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐ ఎన్ టి యు సి జిల్లా కమిటీ ప్రతినిధులు హాజరయ్యారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల కార్మికులను అన్యాయం జరిగిందన్నారు. అన్ని రంగాల కార్మికులకు ఉ పాధి కల్పించేందుకు తమ వంతుగా ఐ ఎన్ టి యు సి కమిటీ ద్వారా పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడుగా తాటికొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మణ్ చారి, కోశాధికారి రావట్ల మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఈ. రాజు, ముత్తంగి స్వామీ, కార్యదర్శిగా చెరుకు లక్ష్మణ్, కమిటీ సభ్యులు పుట్ట రాము, పవన్ రాజు, దౌలత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# బాలుడు అదృశ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో మైనర్ బాలుడు సిద్దార్థ(14) అదృశ్యమైనట్లు పట్టణ సీఐ వీరయ్య పేర్కొన్నారు. పట్టణంలోని గోశాల రోడ్ ప్రాంతానికి చెందిన సిద్దార్థ ఇంటి దగ్గర ఆడుకుంటూ బుధవారం ఉదయం 10 గంటల సమయంలో తప్పిపోయాడని, చుట్టుపక్కల వెతికినా అతని ఆచూకీ లబించలేదని బాలుని తల్లి పద్మ ఫిర్యాదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. బాలుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
17-05-2024


# ఎండలు ఫుల్ బీర్లు నిల్ బెల్ట్ షాపుల్లో ఫుల్

### బీర్లు లేవు అడగొద్దు..
### వైన్స్ ముందు నో స్టాక్ బోర్డులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి







తుంగతుర్తి మండల కేంద్రంలో ఎండాకాలం చల్లని బీరు తాగాలని ఎక్కువమంది ఆసక్తి చూపిస్తున్నారు. కానీ వైన్ షాప్ లో నో స్టాక్ బోర్డులు షాప్ ముందు దర్శనమిస్తున్నాయి. బీర్ల లోడు వైన్ షాపుల దగ్గరికి అన్లోడ్ చేయగానే రాత్రికి రాత్రే బీర్ల కాటన్లు మాయమవుతున్నాయి కానీ వైన్స్ లో బీర్లు దొరకడం లేదు. కానీ బెల్ట్ షాపుల్లో మాత్రం బీర్లు దొరుకు తున్నాయి. ఓవైపు ఎండలు దంచి కొడుతున్నాయి. మరో వైపు చిల్‌కు చిల్లు పడుతోంది. సమ్మర్ హీట్‌ను బ్రేక్ చేసేలా కూల్ కూల్ బీర్లతో చిల్ అవుదామనుకునే మందు బాబుల ఆశలకు కృత్రిమ కొరత తూట్లు పొడుస్తోంది. నో స్టాక్ బోర్డులతో మందుబాబులు ఊసురుమంటున్నారు . నిజానికి ఎండాకాలం గిరాకీతో వైన్ షాప్‌ల్లో గల్లా పెట్టెలు బాగానే గలగలమ న్నాయి. ఎండలు, ఎన్నికల హీట్‌తో లిక్కర్ సేల్స్ ఆమాంతం పెరిగాయి. కానీ ఇప్పుడు మచ్చుకైనా బీరు దొరకడంలేదు. ఎక్కడికెళ్లినా నో స్టోక్ బోర్డు వెక్కిరి స్తోంది.. ప్రస్తుతం వేసవిలో తీవ్రమైన నీటి కొరత కారణంగా తెలంగాణలో బీరు ఉత్పత్తి తగ్గుముఖం పట్టింది. ఇలాంటి పరిస్థితులు టిప్పర్ల యాజమాన్యాలు, డ్రైవర్లను నిరాశపరిచింది. ఉపాధి లేక విలవిలబోతున్నారు కార్మికులు. ఇదిలా ఉంటే మందుబాబు లకు కూడా బీరు ఉత్పత్తి తీవ్ర నిరాశను మిగిల్చింది. వేసవి భానుడు విజృంభించి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఒకవైపు వర్షాలు కురిసే పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో చల్లగా బీరు తాగి సేదతీరుదా మనుకునే వారికి చేదు వార్త అనే చెప్పాలి. బీరు సరఫరా కోసం పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో స్థానికంగా ఉన్న నీరు సరిపోలడం లేదు. మాముళ్ల కిక్కుతో ఎక్సైజ్ అధికారులు కిక్కుమనడం లేదని ఆరోపించారు. మండే ఎండల్లో చల్లని బీరు దొరక్క ఎంతో మంది ఆవేదన చెందుతున్నారు. ఇప్పటి కైనా లైట్ బీర్లను అందుబాటులోకి తేవాలన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ పట్టుబట్టింది. గురువారం సాలురా మండలం మంజీరా పరివాహక ప్రాంతం నుండి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ ను నాగన్ పల్లి గ్రామం వద్ద పట్టుకొని రూరల్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై నాగనాథ్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు వేతనం చెల్లించాలి

### ఎంప్లాయిస్ జేపీసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నికల విధులు నిర్వర్తించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు దానికి సంబంధించిన వేతనం చెల్లించాలని ఎంప్లాయిస్ జేపీసీ చైర్మన్ అలుక కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. గత డిసెంబర్ లో జరిగిన శాసనసభ ఎన్నికలు, ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో నెలరోజుల పాటుగా ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులు, ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెవెన్యూ ఉద్యోగులకు చెల్లించిన విధంగా ఒక నెల వేతనం చెల్లించాలని ఎంప్లాయ్స్ జేపీసీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ అలుక కిషన్, వైస్ చైర్మన్ సంఘం అమృత్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి దేవి సింగ్, సలహాదారుడు ఆకుల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పురుషోత్తం, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, సత్యం, ఉమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని నిరూపించుకున్న పప్పుల వ్యాపారి జ్ఞానేశ్వర్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్గి గ్రామంలో పప్పుల వ్యాపారి జ్ఞానేశ్వర్ గ్రామస్తుల నుండి పప్పులను కొనుగోలు చేశాడు. దొరికే గ్రామానికి చెందిన తోకల బాలవ పప్పును దేగ్లోర్ జ్ఞానేశ్వర్‌కు అమ్మింది. పప్పుతోపాటు అందులో దాచి ఉంచిన డబ్బులు సైతం జ్ఞానేశ్వర్ కు ముట్టినవి. కాగా మరుసటి రోజు విషయం గమనించిన పప్పుల వ్యాపారి జ్ఞానేశ్వర్ నిజాయితీగా పప్పుతో పాటు వచ్చిన రూ.21, 600లను దుర్గి గ్రామ ఎంపీటీసీ కుమ్మరి నారాయణ శ్యామల, శ్రీనివాస్ ల చేతులమీదుగా బాధితురాలు తోకల బాలవ్వకు తిరిగి చెల్లించడం జరిగింది. పప్పుల వ్యాపారి జ్ఞానేశ్వర్ నిజాయితీ పట్ల దుర్గి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కలికాలంలో, ఎంతో స్వార్థపరమైన సమాజం లో, ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారని తెలుపుతూ, తన నిజాయితీని నిరూపించుకున్నాడు పప్పుల వ్యాపారి డెగ్లూర్ జ్ఞానేశ్వర్. ఈ కార్యక్రమంలో దుర్గి గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెల్పిన టీఎస్ యుటిఎఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పార్లమెంట్ ఎన్నికలు - 2024 సందర్భంగా నిజామాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా సజావుగా నిర్వహించిన సందర్భంగా నియోజకవర్గ రిటర్నింగ్ అధి కారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరుగడంలో ఉపాధ్యాయుల కృషి కూడా విలువైనదని, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. సత్యానంద్, ఓ. రమేష్, జిల్లా ట్రెజరర్ ఎం. మల్లేష్, జిల్లా కార్యదర్శులు జి. గంగాధర్, ఎన్. రాజారామ్, జి. ఆనందం, జిల్లా కమిటీ సభ్యులు ఈ. శ్రీనివాస్, సొన్ పెట్ గంగాధర్, ఎం. భాజన్న, ఎల్. శంకర్, ఎం. రవీందర్, టి. కపిల్ దేవ్ పాల్గొన్నారు.

## అంబటి వెంకటయ్య దశదిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు సతీమణి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులుభట్టి విక్రమార్క మల్లు సతీమణి,అమ్మా ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్కమండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన అంబటి శాంతయ్య తండ్రి ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు అంబటి వెంకటయ్యదశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో చింతకాని మండలం ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.. పువ్వాళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు, టీపీసీసీ నెంబర్ వడ్డే నారాయణరావు,మాజీ మధిర మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస రెడ్డి , ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి బాస్కర్ జిల్లా నాయకులు బుల్లెట్ బాబు ,దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవింద రావు, మమ్మీ అశోక్, కంచు మూర్తి రామకృష్ణ, ఆలస్యం బసవయ్య, ఎస్కే అబ్దుల్ మసీద్, గ్రామ శాఖ అధ్యక్షుడు కంభం వీరభద్రం, వెచ్చా మంగయ్య, ముత్తినేని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూదినోత్సవ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంజాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతకాని నుండి ఎండిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది .ర్యాలీ అనంతరం ప్రజలకు డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ సూచించారు . వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా జాతీయ కీటక జనత వ్యాధుల నియంత్రణ గురించి అందులో ముఖ్యం గా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి ముఖ్యంగా మంచినీటిలోనే నివసించును. డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ కుట్టడం వలన వస్తుంది. డెంగ్యూ వ్యాధి తీవ్రమైన తలనొప్పి తీవ్రమైన జ్వరం శరీరంపై దద్దుర్లు కండరాలు కీళ్ల నొప్పులు ఆకలి మందగించటం అయినటువంటి ఏ లక్షణాలున్న మండల ప్రజలు చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్ష చేయించుకుని చికిత్స చేయించు కోగలరని సూచించారు. ఎంపీడీవో మా ట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకొని దోమలు పెరగకుండా కుట్టకుండా చూసుకోగలరని మండల ప్రజలకు వివరించారు. డెంగ్యూ వ్యాధి యొక్క ప్రతిజ్ఞను కూడా చేయించడం జరిగినది .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఎమ్మెల్యే హెచ్పి ు సోయల్ గ్రీష్మ ,సిహెచ్ వీరేందర్, సూపర్వైజర్ కృష్ణారావు, ఏఎన్ఎమ్స్ రత్నకుమారి, రజిని ,పద్మ, శ్రీనివాస్, సైదులు, ఉదయ్ ,ఆశాలు ఉమా, పద్మ, కమల ,రాజేశ్వరి ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

## అంబటి సంస్మరణ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం నాగులోంచ గ్రామానికి చెందిన కీర్తిశేషులు స్వాతంత్ర్య సమరయోధులు సీనియర్ టీడీపీ నాయకులు అంబటి వెంకటయ్య సంస్మరణకార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్రటీడీపీ ఉపాధ్యక్షులుడాక్టర్ వాసిరెడ్డిరామనాథం చింతకాని మండలం నాగులవంచ గ్రామా నికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు సీనియర్ టీడీపీ నాయకులు అంబటి వెంకటయ్య చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , గ్రామ శాఖ టీడీపీ అధ్యక్షులు ఏటుకూరి రవి చింకాని సీనియర్ టీడీపీ నాయకులు మల్లెల సత్యనారాయణ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి అంబటి వెంకటయ్య పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ రామనాథం మాట్లాడారు. కుటుంబ సభ్యులు బంధు మిత్రులు అభిమానుల మధ్యలో అంబటి వెంకటయ్య సంస్మరణ కార్యక్రమం నాగులవంచ లోని వంకాయలపాటి రామయ్య గారి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.

# జీవన్ రెడ్డి మాల్ స్వాధీనం చేసుకున్న ఆర్టీసీ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి కి సంబంధించిన ఆర్మూర్ లోని జీవన్ రెడ్డి మాల్ ను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో జీవన్ రెడ్డికి మరో బిగ్ షాక్ తగిలింది. ఆర్మూర్ లోని బస్టాండ్ పక్కన ఉన్న ఆర్టీసీ కి సంబంధించి లీజ్ ఒప్పందంలో నిర్వహిస్తున్న జీవన్ రెడ్డి మాల్ నుంచి ఒప్పందం ప్రకారం అద్దె చెల్లించకపోవడంతో ఇదివరకే ఆయనకు సమాచారం అందించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం సాయంత్రం జీవన్ రెడ్డి మాల్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్టిసి ఎండి సజ్జనార్ వెల్లడించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బకాయిలను చెల్లించకపోవడంతో విష్ణుజీత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో చేసుకున్న అద్దె ఒప్పందాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాజమాన్యం రద్దు చేసింది. ఆర్టీసీకి చెందిన 7059 చదరపు గజాల భూమిని 33 సంవత్సరాలకు గాను విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ కంపెనీ బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్ఫర్ కింద 2013 జూన్ 1న లీజుకు తీసుకుంది. 2016లో ఈ కంపెనీని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి టేక్ ఓవర్ చేసుకొని ఆ షాపింగ్ మాల్ కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ గా నామకరణం చేశారు. థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను లీజుకు ఇచ్చారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో అద్దె చెల్లించలేదు. గత ఏడాది అక్టోబర్ వరకు రూ.8.65 కోట్ల బకాయి సంస్థపై పడింది. నోటీసులు జారీ చేయడంతో అక్టోబర్ లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించింది. ఆ తర్వాత షోకాస్ నోటీసులు పంపించడంతో గత ఎడారి డిసెంబర్ లో విడతలవారీగా రెండు కోట్ల 40 లక్షలు రూపాయలు చెల్లించింది. షోకాస్ నోటి నోటీసును సవాలు చేస్తూ హైకోర్టును వారు ఆశ్రయించారు. టి ఎస్ ఆర్ టి సి కి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారు. ఈ కేసు పై బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి అది ప్రజల డబ్బు అని స్పష్టం చేసింది. బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సంస్థను ఆదేశించింది. నెల రోజుల గడువు పూర్తయినా మొత్తం బకాయిను ఆ కంపెనీ చెల్లించకపోవడంతో ఇప్పటివరకు రూ. 2.51 కోట్ల అద్దె బకాయి పెండింగ్లో ఉన్నాయి. బకాయిలు చెల్లించాలని గత ఐదు సంవత్సరాలుగా 20 కి పైగా నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులు, అద్దె ఒప్పందం నిబంధనల ప్రకారం విష్ణు డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు టెర్మినేషన్ ఆర్డర్ ఇచ్చి భవనాన్ని టీఎస్ ఆర్టీసీ స్వాధీనం చేసుకుంది. టీఎస్ ఆర్టీసీ ప్రజల సంస్థ అద్దె బకాయిల విషయంలో సంస్థ ఏమాత్రం రాజీ పడటం లేదు. నిబంధన మేరకే వాటిని వసూలు చేయడం జరుగుతుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ట్వీట్ చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
17-05-2024



## హనుమాజీ పేట్ గ్రామంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ, ప్రతిజ్ఞ..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం హనుమాజీపేట్ పీహెచ్సీ కేంద్రంలో గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఆరోగ్య కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పి హెచ్ సి కేంద్రం నుండి ప్రారంభమైన ఆరోగ్య కార్యకర్తల ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వచ్చిన వెంటనే చేపట్టవలసిన చికిత్స, ఇతరత్రా విషయాలపై ప్రజలకు సంపూర్ణ స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాలలో డెంగ్యూ వ్యాధి రాకుండా తమ వంతు కృషి చేస్తామని ఆరోగ్య కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ .ఈ. ఓ. సాయిలు, స్టాఫ్ నర్స్ సుమలత, ఫార్మసిస్టు రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ పండరి, తోపాటు ఆరోగ్య కార్యకర్తలు రామ్ చందర్ రావు కులకర్ణి, సాయిలు, తోపాటు ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, పీహెచ్సీ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో తల్లి కొడుకు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కరెంట్ షాక్‌తోతల్లి, కొడుకు మఅతి చెందారు. ఈ హఅదయవిదాకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఉసిరికపల్లిలో చోటు చేసుకుంది.స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మణెమ్మకు(45) కొడుకు, కూతురు ఉన్నారు. కాగా, మణెమ్మ బట్టలు అరేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కి గురయింది. గమనించిన కుమారుడు ప్రసాద్, కుమార్తె శ్రీలత తల్లిని కాపాడే ప్రయత్నంలో వారు కూడా విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ఈ ప్రమాదంలో తల్లి, కొడుకు మఅతి చెందగా కూతురు శ్రీలతకి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీలతను చికిత్స కోసం తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి,కొడుకు మఅతి చెందడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్విమ్మింగ్ ఫుల్‌లకు ఎటువంటి పర్మిషన్ లేదు

**ప్రజలు, యువకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యలు..**

**ఎవరికీ వారే ఇష్టను సారంగా గంటకు రూ.100లు ఇవ్వాల్సిందే అన్ని కండిషన్ పెట్టి దోచుకుంటున్నారూ?**


**ఓ స్విమ్మింగ్ ఫుల్ అయితే మందు విందు అక్కడే ఏర్పాట్లు చేస్తూ బీర్ కు రూ.30 రూ. కోటార్‌కు రూ.50లు వరకు వసూల్..!**

**ఈ స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయ గ్రామ ప్రజలు,యువకులు కోరుతున్నారు..**

**మమ్ముల జిల్లా ఉన్నత అధికారులు సంబంధిత అధికారులు...**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ





బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న ఓ నాలుగు స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యలు ప్రభుత్వ అనుమతి లేకుండా స్విమ్మింగ్ ఫుల్ లను కొనసాగిస్తునరాని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న స్విమ్మింగ్ ఫుల్ 1)నాస్రుల్లబాద్ మండలంలోని బోపాస్పల్లి గ్రామ శివారులో ఉన్న కంపాలాగండిలో ఒకటి 2)నేమ్లీ గ్రామంలో బాన్సువాడ రోడ్ లో ఒకటి3) పిట్లం మండలం రాంపూర్ గ్రామంలో పిట్లం రోడ్ లో ఒకటి4) బిచ్కుంద మండలం హాస్గుల్ గ్రామం లో ఒకటి ఈ నాలుగు స్విమ్మింగ్ ఫుల్ గ్రామ సమీపంలో ఉండడంతో గ్రామ యువకులు చుట్టూ పక్కన ఇతర గ్రామాల యువకులు నిత్యము ప్రతి రోజు వందల సంఖ్యలో వేసవి కాలం కావాడంతో ఈ స్విమ్మింగ్ ఫుల్‌లలో చల్లగా సేద్దతిర్చుకోవడానికి వస్తున్నారు. కానీ ఈ స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యలు ఇష్టను సారంగా గంటకు 100 రూపాయలు కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఆయా గ్రామాల యువకులు పేర్కొన్నారు. ఈత కొట్టె సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చెప్పడానికి ట్రైనర్ కూడ లేకపోవడంతో యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈత కొట్టె సమయంలో ఈత రాని వారికీ ప్రాణహమి ఉందని కొందరు యువకులు బయపడుతున్నారు. ఈ స్విమ్మింగ్ యాజమాన్యలకు గతంలో సంబంధిత అధికారులు ప్రభుత్వ అనుమతి తీసుకొనే స్విమ్మింగ్ ఫుల్ నడపాలని చేపిన ఈ స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యలు మాత్రం ఏ మాత్రం వినకుండా వారి వారి ఇష్టను సారంగా వ్యవహారి స్తూ యువకుల దగ్గర ఇష్టనుసారంగా డబ్బులు దోచుకుంటున్నారని యువకులు అంటున్నారు. ఎప్పటికైనా వెంటనే జిల్లా ఉన్నత అధికారులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యలపై తగిన చర్యలు తీసుకోని ఈ స్విమ్మింగ్ ఫుల్ లను వెంటనే మూసివేయాలని ఆయా గ్రామల ప్రజలు,యువకులు కోరుతున్నారు.

# చంద్రబాబుకు భద్రత పెంపు



ఎపి రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్, ఆ తర్వాత కూడా హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. ఎప్పుడు ఎవరి మీద ఎటువంటి దాడులు కొనసాగుతాయన్నది అర్థం కాని పరిస్థితి ఉంది. ముఖ్యంగా టిడిపి నేతల మీద ఎపిలో అక్కడక్కడ దాడులు కొనసాగు తున్నాయి. ఈ క్రమంలో ఎపిలో చంద్రబాబు నాయుడు భద్రత విషయంలో టిడిపి శ్రేణుల్లో ఆందోళన కనిపిస్తుంది. ఇక చంద్రబాబుకు ఎన్నికల ముందు ప్రచారం నిర్వహించే క్రమంలో కూడా ఆయన భద్రత విషయంలో అనేకమార్లు రాజకీయ వర్గాలలో చర్చ జరిగింది. ఎపిలో చంద్రబాబు కు భద్రతపై ఆందోళనల క్రమంలో టిడిపి అధినేత నారా చంద్రబాబుకు కేంద్రం భద్రతను పెంచింది. గత రెండు రోజులుగా కేంద్రం నుంచి వచ్చిన ముఖ్య భద్రత అధికారులు చంద్రబాబు నివాసం వద్ద ఆయన సంచరించే అన్ని ప్రదేశాలను పరిశీలించారు. టిడిపి కార్యాలయం వద్ద, కరకట్ట వద్ద, చంద్రబాబు నాయుడు నివాసం వద్ద, అలాగే గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుండి కరకట్ట మార్గాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. చంద్రబాబు భద్రతకు భంగం వాటిల్లకుండా , చంద్రబాబు నాయుడుకి భద్రత పెంచాల్సిన అవసరాన్ని గుర్తించిన అధికారులు ఈ మేరకు చంద్రబాబు నివాసం వరకు 12 %ఇ% 12 రెండు బ్యాచులు గా 24 మంది ఎస్‌పిజి బ్లాక్ క్యాట్ కమాండోలను కేటాయించారు. ప్రస్తుతం చంద్రబాబుకు ఇంత ఎందుకు భద్రత పెంచారు అన్నది రాజకీయ వర్గాలలో ఆసక్తికర చర్చగా మారింది. ఆయనకు ఏమైనా ప్రమాదం పొంచి ఉందా? ఇంటిలిజెన్స్ నివేదికలు ఇచ్చిందా? ఎందుకీ భద్రత పెంపు? అనేది ఆసక్తికరంగా మారింది. ఒక పక్క ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు రక్షణ తగ్గించిన కేంద్రం, ప్రస్తుతం చంద్రబాబుకు రక్షణ పెంచటం ఢిల్లీ పొలిటికల్ వర్గాలలో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఇక ఎపిలోనూ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు, హింసాత్మక ఘటనలు, టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య కొనసాగుతున్న దాడులు, అభ్యర్థుల పైన కూడా కొనసాగుతున్న ఎటాక్‌లు వెరసి జూన్ నాలుగు వరకు శాంతి భద్రతల విషయంలో ఎపిలో కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో చంద్రబాబుకు భద్రత పెంపు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నట్లైంది.

# సచ్చే కాలమా..? బతికే కాలమా..?

- వర్షంతో తడుస్తున్న ధాన్యం పిడుగులతో చనిపోతున్న రైతులు..
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- రైతులు యాది కచ్చేది ఎలక్షన్ల అప్పుడేనా..?
- తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించాలి
- రైతులకు 500 బోనస్ ఎక్కడ..? రైతుల అవసరం ఓట్ల వరకేనా..?





టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్ష ప్రభావంతో పలు ప్రాంతాల్లో చెట్లు నెలకొరిగాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ పాపన్నపేటలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. సంగారెడ్డి పట్టణంలో దాదాపు అరగంట పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో డ్రైనేజీలు పొంగి నీరు రోడ్లపై నిలిచింది. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది కలిగింది. సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట వర్షపునీరు భారీగా నిలిచింది పోతిరెడ్డిపల్లి చౌరస్తా పరిసర ప్రాంతంలో డ్రైనేజీలు నిండి పొంగిపొర్లాయి. గాలి దుమారంతో భారీ కేట్లతో పాటు పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్డుమీద పడ్డాయి: ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. సంగారెడ్డి పట్టణంలో దాదాపు అరగంట పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో డ్రైనేజీలు పొంగిపొర్లాయి. రంగారెడ్డి, వేములవాడ జిల్లాల్లో పిడుగుపాటుకు ఇద్దరు చనిపోగా ఐదుగురికి గాయాలయ్యాయి. చాలాచోట్ల ధాన్యం తడిచిపోయి రైతులకు భారంగా మారింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతోవాతావరణం ఒక్కసారిగా మారడంతో పలు జిల్లాల్లో భారీగా వర్షాలు కురిసాయి. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. పలుచోట్ల కొనుగోలు కేంద్రాల్లోని, కల్లాల్లోని ధాన్యం తడిసిపోయింది. ధాన్యాన్ని రక్షించుకోవడానికి రైతులు ఇబ్బందులు పడ్డారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురిసింది . దీంతో కొనుగోలు కేంద్రాల్లో కల్లాల్లోని ధాన్యం తడిసిపోయింది. అకాల వర్షాలతో రోడ్లపై నీరు చేరి వాహనదారుల ప్రయాణాలకు అంతరాయం కలిగించింది. "అకాల వర్షంతో ఎండబోసిన ధాన్యం తడిసి ముద్దవడం జరిగింది. ఈ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాం. లేని యెడల రాస్తారోకోలు చేసి నిరసన తెలియజేస్తాం'– ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్ష ప్రభావంతో పలు ప్రాంతాల్లో చెట్లు నెలకొరిగాయి.కొద్ది వారాలుగా రాష్ట్రంలో రైతు రోడ్డెక్కని రోజు లేదు.. ఆందోళనకు దిగని దినం లేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామంటూ ప్రభుత్వం లెక్కలు చెప్తున్నప్పటికీ.. కాంటా జరుగదు. మద్దతు దొరకదు. దళారీ చెప్పిందే ధర. కొన్నదే ధాన్యం. వడ్లు కుప్ప పోసుకుని కూర్చున్న రైతు సాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాడు. గాలివానో, రాళ్లవానో వస్తే.. ధాన్యం తడువకుండా తండ్లాడుతూనే ఉన్నాడు. రాష్ట్రమంతా కొనుగోళ్లు సాఫీగా సాగుతున్నాయని మంత్రులు చెప్తుంటే.. మరి రోడ్డెక్కుతున్న రైతులంతా ఎవరు? పంట కొంటరేమోనన్న తండ్లాటలో కోల్పోతున్న ప్రాణాలెవరివి? వడ్లకుప్ప వద్దే కుప్పకూలినవాళ్ల జాబితాలో ఇప్పుడు మరో ఇద్దరు చేరారు.

### ధాన్యం కొనాలని రైతుల రాస్తారోకో

ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట కొనుగోలు కేంద్రం వద్ద ఆదివారం రైతులు మెదక్–చేగుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రంలో వారం పది రోజులుగా ధాన్యాన్ని తూకం వేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళారుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ధాన్యం తూకం వేయకపోవడం లేదని ఆరోపించారు. తమ ధాన్యాన్ని తూకం వేయకుంటే సోమవారం జరిగే ఎంపీ ఎన్నికల్లో తాము ఓటింగ్‌లో పాల్గొనబోమని తేల్చిచెప్పారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం అకాల వర్షంతో తడసి ముద్దవుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దళారులపై ఉన్న ప్రేమ రైతులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. తమ



ధాన్యాన్ని తూకం వేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని అన్నదాతలు హెచ్చరించారు.

## డెంగ్యూ వ్యాది నివారణ దినోత్సవం అవగాహన





టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రములో డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా ప్రజలకు ఈ వ్యాదిపై అవగాహన కల్పంచారు. ముఖ్యంగా ప్రజలు ఇంటి పరిషరాల చుట్టు మిరికి నీరు, వర్షపు నీరు నిల్వఉండకుండ చూసు కోవాలని సూచించారు. ప్రతిశరాలు సుబ్రాంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాదిబారిన పడకుండ యుంటారని అన్నారు.కార్యక్రమములో వీరితోపాటు, సి ఎచ్ ఓ డాక్టర్ ఆనంద్,సూపర్ వైజర్ సుధాకర్, దేవపాల,ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బారాస ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా గురువారం భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఇచ్చిన పిలుపుమేరకు బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంలో బారాస నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తారని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం ,దగా చేయడమేనని దుయ్యబట్టారు. పంట సహాయం 15000 ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారని, రెండు లక్షల లోపు రుణమాఫీ అధికారంలో వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు ఇవ్వలేదని ఆరోపించారు. అబద్ధపు వాగ్దానాలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎక్కువ కాలం నిలవదని అన్నారు. ఎన్నికలకు ముందు రైతుల కొరకు చేసిన వాగ్దానాలన్నీ పకడ్బందీగా వెంటనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని లేనియెడల గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, బాన్సువాడ సొసైటీ అధ్యక్షుడు ఎర్వాల కృష్ణారెడ్డి, మాజీ బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల రవీందర్ గుప్తా, బారాస సీనియర్ నాయకులు ఏ జాజ్, వహాబ్, తో పాటు బారాస బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కార్యదర్శి నార్ల ఉదయ్ కుమార్ గుప్తా, తో పాటు బారాస స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, అభిమానులు ,కార్యకర్తలు, బారాస కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

TIMES OF VARTHA (17-05-24)_times of varha main (13-2).qxd 5/17/2024 6:39 AM Page 5



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
17-05-2024



# పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో మండలంలో కళాజాత ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగేవార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో గురువారం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్ లో నాటిక,పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఎస్ఐ రవీందర్ పాల్గొని మాట్లాడారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లి తండ్రులు తమ పిల్లలను జాగ్రతగా చూసుకోలని వివరించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. నిజామాబాద్ షీ టీం నం. 8712659795, 100 కి ఫోన్ చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100ను ఉపయోగించాలన్నారు. మూడనమ్మకాలు, మంత్ర తంత్రాలు నమ్మవద్దని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుందన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. ఆన్లైన్ మోసాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నకిలీ ఏజెంట్లు నిరుద్యోగులకు మాయ మాటలు, లేనిపోని ఆశలు, అత్యశలు చూపించి మోసం చేస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమాజంలో జరుగతున్న నేరాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నరేష్, రాము, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల అధైర్య పడొద్దు అండగా ఉంటం

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**ఈ నెలాఖరి వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం**

**రవాణా కోసం అదన వాహనాల ఏర్పాటు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



స్థానిక చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ ,చండూర్ ,కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ గ్రామాల్లో దాన్యం కొనుగోలు సెంటర్ ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొలుగోలులో రైతుల అధైర్య పడద్దని రైతులకు అండగా ఉంటామని, ధాన్యం చివరి గింజ వరకు కొంటామని, జిల్లాలో ధాన్యం సేకరణ కోసం అదనపు వాహనాలు సమకూర్చామన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ ఈనెల ఆఖరి వరకు పూర్తి చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలులో రవాణా కోసం ఇతర జిల్లాల నుంచి అదనపు వాహనాలు తెప్పించామని, అదనపు వాహనాలలో లోడింగ్ నడుస్తుందన్నారు. దళారులను నమ్మొద్దని, కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి హరికృష్ణ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కౌన్సిల్ పేరుతో దాడులు సరికావు

**ఆర్ఎంపీ, పిఎంపీ లు మనో నిబ్బరాన్ని కోల్పోవద్దు**

**టీఎస్ఎంసీ దాడులు ఆపకపోతే ఆందోళనలు ఉధృతం**

**తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



గత వారం రోజులుగా జిల్లాలో గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పిఎంపిలపై తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్(టిఎస్ఎంసి) పేరుతో దాడులు కొనసాగుతున్నాయని, ఇది సరైనది కాదని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తూ, ఎన్నో ఏళ్లుగా సేవలు చేస్తున్న ఆర్ఎంపి, పిఎంపీ ల వైద్యశాలలకు మెడికల్ కౌన్సిల్ పేరుతో అధికారులు వెళ్లి, వారిని అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. మెడికల్ కౌన్సిల్ పేరుతో జరుగుతున్న దాడులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లు చొరవ తీసుకొని, వెంటనే దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తరపున దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2009లో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిఓ నెంబర్ 1273 తీసుకువచ్చి, ఆర్ఎంపి పిఎంపీ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని సర్టిఫికెట్లు ఇచ్చే తరుణంలో అనుకోని పరిణామాలు చోటు చేసుకోవడంతో ఆకార్యక్రమం అర్ధాంతరంగా నిలిచిపోయిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఆర్ఎంపి, పిఎంపి లకు శిక్షణ ఇచ్చి, గుర్తింపు అందిస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల మేనిఫెస్టోలో సైతం ఈ అంశాన్ని పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిఓ నెంబర్ 428 ను తీసుకువచ్చి, శిక్షణ కార్యక్రమాన్ని సైతం ప్రారంభించి, అనంతరం అర్ధాంతరంగా కార్యక్రమాన్ని నిలిపివేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో గెలవకముందు కాంగ్రెస్ పార్టీ సైతం ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాలను పొందుపరిచి, ఆరు మాసాల్లో ఆర్ఎంపీ, పిఎంపీ లకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు ఇస్తామని ఒకవైపు చెబుతూనే, మరోవైపు మెడికల్ కౌన్సిల్ పేరుతో దాడులు నిర్వహించడం సరైనది కాదన్నారు. ఎక్కడైనా చెదురు మోదురు సంఘటనలు జరిగితే వాటిపై తనిఖీలు చేయాలి కానీ, మూకుమ్మడిగా దాడులు చేసి, ఆర్ఎంపీ, పీఎంపీ ల గొంతు కోయ వద్దని కోరారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అందరూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా గెలుపొందారని, శిక్షణ ఇచ్చి, గుర్తింపు ఇస్తామని వారి పార్టే ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్ఎంపి, పిఎంపీ లకు శిక్షణ ఇచ్చి, గుర్తింపు పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలు మనో నిబ్బరాన్ని కోల్పోవద్దని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్ఎంపీ, పీఎంపీ లు సైతం పరిధికి మించి వైద్యం చేయవద్దని, దాడులకు భయపడి ఏ ఒక్క వైద్యశాలను మూసివేయొద్దని, పరిధిలో మాత్రమే ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. దాడులు ఇదేవిధంగా కొనసాగించితే ఈ అంశాలపై ప్రజలను మేలుకొలపాలని, ప్రభుత్వం వైద్యం చేసే తమ చేతులు కట్టి వేస్తుందని, ప్రజలకు వివరించి, వారు చైతన్యవంతులు చేస్తే వారే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతారని తెలిపారు. ఆర్ఎంపి, పీఎంపీ లకు మద్దతుగా ప్రజాపోరాటానికి దారి తీస్తే, అప్పుడు జరిగే అటువంటి సంఘటనలకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ వైద్యాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ఎంపి, పిఎంపీ ల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించామని గుర్తుచేశారు. ఈ దాడులకు వ్యతిరేకంగా అవసరమైతే రాష్ట్ర రాజధాని వేదికగా పోరాటాల నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగు రవీందర్, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, నాయకులు మంద తిరుమల్ రెడ్డి, గంప గోవర్ధన్, ఆకోజు రమణాచారి, సిహెచ్ పోశం, ప్రకాష్ రావు, వడ్లాల సత్యనారాయణ, అజీజ్, లక్ష్మణ్, మంతెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో బడా నాయకులు కమిట్మెంట్ అయ్యారా?

**బూత్ ఇంచార్జిలు మీటయి బాక్స్‌లు తీసుకొని సంతోష పడ్డారా...?**

**ఎ పార్టీ కి లీడర్ వచ్చిన గెలుపు మాత్రం నాయకులది కాదు..**

**కార్యకర్తలు కష్ట పడ్డారు..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని కొన్ని మండలలో బడా నాయకులు లోలోపల కమిట్మెంట్ చేసుకున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల రోజు కొందరు బడా నాయకులు మౌనం పాటించడం, కొన్ని మండల కేంద్రాలు బూత్ ఇన్చార్జిగా ఉన్న వాళ్ళు సైతం ఒక్కసారి కూడా ప్రచారం చేయకపోవడం, కొన్ని మండల కేంద్రాల్లో పార్టీ మండల అధ్యక్షులు సైతం ఓట్లను పక్కదోవ పట్టించేలా చేశారని కొందరు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక వర్గానికి చేతులు ఇస్తూ మరో వర్గానికి అనుగదొక్కాలని ఆలోచనతోనే ఈ విధంగా రాజకీయం చేసినట్టు కొందరు రాజకీయం మేధావుల అభిప్రాయం. అయితే రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి . ఎంపీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఏ బూతులు ఏ నాయకుడు ఉన్నాడు, ఏ బూతులు ఎన్ని ఓట్లు పడ్డాయో, మండలంలో ఎన్ని ఓట్లు వచ్చాయో, ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు ఎందరో మరి, ఆ పార్టీకి పడిన ఓట్లను సైతం స్థానికులు గ్రహిస్తారని. లీడ్ రాగానే మేము తీసుకొచ్చినట్టు రంగులు పూసుకోవడం, దుంకులాటలాడడం, నాయకులు ఆపాలని ఈసారి ఎంపీ ఎన్నికల్లో ఏ పార్టీకి లీడ్ వచ్చినా ఆ మండల కేంద్రంలో కష్టం మొత్తం కార్యకర్తలేదేనని, నాయకులు లో లోపల కమిట్మెంట్ అవుతూ అదృశ్యమయ్యారని, కొందరికి కావాలని ఇగ్నోర్ చేశారని, ఇగ్నో చూస్తే ఓటు శాతం తగ్గుతుందని ఆలోచనతోనే రాజకీయ వ్యూహం ఉపయోగించారని కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# గుణ ఆరోపణలు అవాస్తవం

**దళితులను ఇబ్బందులకు గురిచేస్తున్న గుణ**

**చట్ట ప్రకారం గుణ ఆగడాలను అరికడతాం**

**భూ వ్యవహారంలో ఎమ్మెల్యేకు సంబంధం లేదు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ఇతరుల భూమిని కబ్జా చేసి, అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నామని తమపై న్యాయవాది, బిఆర్ఎస్ నేత ఎంవి గుణ చేసిన ఆరోపణలు అవాస్తమని జుమ్మిడి విశ్వనాథం, నేతకాని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేంకుమార్ లు తెలిపారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సర్వేనెంబర్ 146/57 లో గల భూమి తమకు సంబంధించినదని, కానీ మాకు సంబంధం లేని సర్వే నెంబర్ 146/63 లో గల భూమిలో తాము నిర్మాణాలు చేపడుతున్నామని విలేకరుల సమావేశాలు పెట్టి, ఎంవి గుణ తమల్ని అబాసపాలు చేస్తూ, అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. అసలు ఆ భూమికి తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ భూమి దుర్గమ్మ అనే మహిళకు సంబంధించిందని, వారు ఏదైతే అడుగుతున్నారో ఒక్కసారి సర్వేయర్ ను తీసుకువచ్చి సరైన భూమిని నిర్ధారణ చేసుకొని, అతర్వాత ఆరోపణలు చేయాలని సూచించారు. అదేవిధంగా తమ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నామని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆ భూమి వ్యవహారంలో ఎమ్మెల్యే వివేక్ కు ఎలాంటి సంబంధం లేదని, ఆయన ఎమ్మెల్యే గా గెలుపొంది కనీసం 6 మాసాలు సైతం గడవలేదని, అనవసరపు విషయంలో ఎమ్మెల్యే పేరు తీసుకురావడం సరైనది కాదని సూచించారు. ఈ భూ వ్యవహారంలో ఎంవి గుణ తనకు 20 లక్షల రూపాయలు లేదా 10 గుంటల భూమి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా అంతడపుల నాగరాజు, బండి సదానందం ల పేర్లు చెబుతూ, మమ్మల్ని బెదిరిస్తు న్నారన్నారు. మందమర్రిలో 1/70ఆక్ట్ అమలులో ఉండగా తాము ఒక్కరమే నిర్మాణాలు చేపట్టామని, పట్టణంలో నిర్మించిన నిర్మాణాలకు పర్మిషన్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఎంవి గుణ ఈవిధంగా దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు సైతం మమ్మల్ని వేధిస్తున్నారన్నారు. గౌరవమైన న్యాయవాది వృత్తిలో ఉండి, న్యాయాన్ని కాపాడవలసిన వ్యక్తులే ఇలాంటి అరాచకాలు పాల్పడం సరైనది కాదని, మరోసారి తమ జోలికి వస్తే ఊరుకునేది లేదని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆగిడి బాలకృష్ణ, జుమ్మిడి శంకర్, ఆగిడి రజిత, పగిడి రాము, పగిడి కమల, పోశం, నారాయణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 30 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వ్యవసాయ అధికారి




టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

ట్రేడ్ లైసెన్స్ జారీ కోసం రూ.30 వేలు లంచం తీసకుంటూ వ్యవసాయాధికారి(అగ్రికల్చర్ ఆఫీసియల్ )ఏసీబీకి( ఏసీబీ ) పట్టుబడ్డారు. ఈ సంఘటన మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణంలో గురువారం చోటుచేసుకుంది.ఏసీబీ డీఎస్పీ కె.సెదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూరా క్యాంప్ గ్రామానికి చెందిన రైతు వంగా నరేశ్ ట్రేడ్ లైసెన్స్ జారీ కోసం నర్సాపూర్ వ్యవసాయాధికారి అనిల్ కుమార్‌ను సంప్రదించాడు. దీనికి ఏవో అనిల్‌కుమార్ లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి లంచం తీసుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# డెంగ్యూ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




సురక్షితమైన రేపటి కోసం డెంగ్యూ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్ సూచించారు. ప్రపంచ జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం తోపాటు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో, డెంగ్యూ వ్యాధి అవగాహన ర్యాలీ లు, కార్యక్రమాలు నిర్వహించారు.ఈసందర్భంగా పట్టణ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు బోదకాలు వ్యాధులు వ్యాధిగ్రస్తుల నుండి ఆరోగ్యవంతులకు సంక్రమిస్తాయని వివరించారు. దోమలను నిర్మూలించి, దోమ కాటు నుండి రక్షణ పొందాలని సూచించారు. దోమలు మూతలు లేని నీటి నిల్వలపై మాత్రమే గుడ్లు పెడతాయని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి, వాటిని తొలగించాలని, అదేవిధంగా పనికిరాని పాత్రలు, టైర్లు, బకెట్లు, కొబ్బరి బొండాలు వంటివి ఇంటి పరిసరాల్లో లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతిరోజూ పొడి దినం పాటించి, నీటి నిలువలను శుభ్రపరిచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వల్ల వస్తుందని, ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్రమైన తలనొప్పి, జ్వరం లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్,ఎంఎల్హెచ్పి స్పందన, స్టాఫ్ నర్సులు రేవతి, ఫార్మసిస్ట్ స్రవంతి, ఓపి ఏఎన్ఎం మంజుశ్రీ, హెల్త్ అసిస్టెంట్ కుమార్, రాము, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజనలపై కొనసాగుతున్న అటవీశాఖ అధికారుల దాడులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




ఆదివాసీ గిరిజనలపై అటవీ శాఖ అధికారుల దాడులు కొనసాగుతున్నాయని, మరో మారు అటవీ శాఖ అధికారులు ఆదివాసీలపై దౌర్జన్యం చేసి, అక్రమ కేసులు నమోదు చేసి, కిడ్నాప్ చేశారని సిపిఎం పార్టీ జన్నారం మండల కమిటీ సభ్యులు కొండగొర్ల లింగన్న ఆరోపించారు. జిల్లాలోని జన్నారం పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ, జన్నారం మండలంలోని తపాల్ పూర్ గ్రామానికి చెందిన కొలాం తెగకు చెందిన ఆదివాసి గిరిజనుడు ఆత్రం రాజు ను తాళ్లపేట రేంజ్ కు సంబంధించిన అటవీ శాఖ అధికారులు గురువారం మామిడి తోటలో కాపలాదారుడిగా పనిచేస్తున్న రాజు ను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. కనీసం కుటుంబ సభ్యులకు సైతం రాజును ఎక్కడ ఉంచారో తెలియదని, సెల్ ఫోన్ సైతం చేయడం లాక్కున్నారన్నారు. ఐటిడిఏ నుంచి ఆదివాసీలకు వచ్చిన ఇండ్లను అటవీ శాఖ అధికారులు కట్టుకొనివ్వడం లేదని ఆరోపించారు. ఆదివాసీలపై అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు రోజు రోజుకి శృతి మించి పోతున్నాయన్నారు. అటవీ శాఖ అధికారులు నిర్బంధించిన ఆత్రం రాజును వెంటనే వదిలివేసి, అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, నాయకులు ఏ లక్ష్మణ్, ఆత్రం సుధాకర్, టేకం రమేష్, ఆత్రం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-05-24)_times of varha main (13-2).qxd 5/17/2024 6:39 AM Page 6



# తగ్గుతున్న రక్త నిల్వలు రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని, అన్ని రక్తపు గ్రూపులలో నిల్వలు లేవని తలసీమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలం కళాశాల విద్యార్థులు సెలవులు ఉండటం, పట్టణంలోని యువకులు ఊర్లకు వెళ్లడం, వేసవికాలం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడం, రక్తం ఇవ్వడానికి యువకులు ముందుకు రాకపోవడం, రక్తదాన శిబిరాలు నిర్వహించకపోవడం, లోక్సభ ఎన్నికలు నేపథ్యంలో యువకులంతా ప్రచారాలకు పరిమితం కావడం తదితర కారణాలతో రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రాకపోవడంతో రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలు తగ్గుతూ వస్తున్నాయని తెలిపారు. దీంతో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు మృత్యువుతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం నుండి



ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబాలకు, కిడ్నీ డయాలసిస్, అత్యవసర ఆపరేషన్లకు, రక్తహీనత కలవారికి, ప్రభుత్వాసుపత్రిలో రక్తం అవసరం ఉన్న ప్రతి రోగికి, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఎటువంటి రుసుము తీసుకోకుండా ఉచితంగా రక్తాన్ని అందజేస్తుందని తెలిపారు. పట్టణంలో ఏ బ్లడ్ బ్యాంక్ ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా రక్త అందజేయడం లేదన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ పాలన అధికారులు, జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులు, పోలీస్ శాఖ అధికారులు ముందుకు వచ్చి, రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారి కోసం రక్త దాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. జిల్లాలోని యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, రక్తదానం చేసి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రాణ బిక్ష పెట్టాలన్నారు.

# మరో మారు రైతులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతులకు అండగా కేసిఆర్**

**బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్**

**రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా నిరసన**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

వరి ధాన్యానికి క్వింటాలకు రూ.500లు బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు కేవలం సన్నవడ్ల కు మాత్రమే బోనస్ ప్రకటించి, రైతులను మరోసారి వంచిన్చిందని బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రైతాంగానికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం రోడ్డుపై బైఠాయించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి వడ్ల గింజను తామే కొంటామని, క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి మరోసారి ఘరానా మోసానికి తెర తీశారని ఆరోపించారు. కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని, దొడ్డు వడ్లకు బోనస్ లేదని రైతులను నిరాశకు గురిచేసి, వారికి అన్యాయం చేసే దిశగా నిర్ణయం తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా, అన్ని హామీలు నెరవేర్చామని పూటకో మాట మాట్లాడుతూ, అబద్ధాలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేసే విధంగా మాట్లాడుతూ, ఐదు నెలల కాలం వెళ్లదీస్తున్న సంగతి ప్రజలకు అర్థమైందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. రైతులకు 15వేల రూపాయలు రైతుబంధు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు ఎకరాలకు మాత్రమే రైతు బంధు 10వేల రూపాయలు ఇచ్చి,



టీవీ షోలో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి, వంద ఎకరాలు రైతులకు సైతం రైతుబంధు ఇచ్చానని చెబుతున్న అబద్ధపు ప్రచారాన్ని ఆయన తప్పుపట్టారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని, డిసెంబర్ 9,2023న రుణమాఫీ చేస్తానని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని ఆరోపించారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలిస్తే, అన్ని పథకాలు అమలౌతాయని చెప్పినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణమని హామీ ఇచ్చి కేవలం ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ బస్సులలో మాత్రమే ఉచిత ప్రయాణ సదుపాయం మహిళలకు కల్పించి, వారిని అవమానపరిచారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అన్ని బస్సులలో వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడి, రైతులకు న్యాయం జరిగేంత వరకు కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట ఫ్లైఓవర్‌పై కారు బీభత్సం

కారు అదుపు తప్పి బీభత్సం సృంష్టించిన సంఘటన బేగంపేట ఫ్లైఓవర్‌పై గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వీరేంద్రకుమార్ జైన్, సుశీలజైన్, ప్రణయ్ కలిసి కారు నంబర్ డిఎల్ 5సిడి 4834 కారులో పంజాగుట్ట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే కారు బేగంపేట ఫ్లైఓవర్‌పై అదుపు తప్పింది. డివైడర్‌పై నుంచి వెళ్లి ట్రావెల్ బస్సును ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. ట్రావెల్ బస్సులో ఉన్న డ్రైవర్ రవీంద్రబాబు, మణిబాబుకు గాయాలయ్యాయి. స్థానికులు బేగంపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కారు బీభత్సానికి ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్ జాం ఏర్పడింది. దీంతో పోలీసులు కారు, బస్సును అక్కడి నుంచి తరలించి ట్రాఫిక్‌ను



క్లియర్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**వాతావరణ పరిస్థితులను దృష్టి లో పెట్టుకుని ధాన్యం భద్రపరిచే దిశగా**

**చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టొప్పో ,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్లో జిల్లాలో మొత్తం కొనుగోలు కేంద్రాలు 192 ఉండగా అందులో ధాన్యం సేకరణ 102 కొనుగోలుకేంద్రంల ద్వారా 4909 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు 24,658 మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగిందని,దాని విలువ 54.27 కోట్లు ఉంటుందన్నారు.తూకం వేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లర్లకు రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని వర్షాలకు తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లను ఉపయోగించాలన్నారు. ధాన్యం సేకరణకు తగినన్ని లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2023-24 సంబంధించిన ధాన్యం మిల్లుల ద్వారా మరాడించి బియ్యం త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, తొర్రూర్ ఆర్డిఓ నరసింహారావు, డిఎం సివిల్స్ కృష్ణవేణి, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి ఎస్ ఓ రాజేందర్, డీఈఓ అభిమానులు మెక్మా విజయ ఐకెపి నళిని లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**బతుకుదెరువు కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన వైనం**




టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

బతుకుదెరువు కోసం వచ్చి రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన హన్మకొండ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, హుజూరాబాద్ మండలం సిరసపెల్లి గ్రామానికి చెందిన వినయ్ కుమార్ (30)ఏడాదిన్నర కాలంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో నివాసముంటున్నాడు. ఐటీసీ ఏజెన్సీ ద్వారా నిత్యావసర సరుకులు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం బైక్ పై వరంగల్ కు వెళ్తుండగా కక్కిరాలపెల్లి క్రాస్ రోడ్ లక్ష్మీపురం వద్ద లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి తమ్ముడు, చెల్లె ఉన్నారు. మృతిడి తండ్రి ఫిర్యాదు మేరకు ఐనవోలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఎసిబికి చిక్కిన ముగ్గురు అధికారులు

రాష్ట్రంలో వేర్వేరు చోట్ల ఒకే రోజు ముగ్గురు అధికారులు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట ట్రాన్స్‌కో ఎఇ శరత్ కుమార్ రైతుకు ట్రాన్స్‌ఫార్మ ర్ మంజూరు చేసేందుకు రూ.లక్ష లంచం అడిగాడు. ఆ మొత్తాన్ని తీసుకుంటుం డగా ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. అలాగే, మెదక్ జిల్లా నర్సాపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ ఎసిబి వలలో చిక్కాడు. ఆగరో ఏజెన్సీ దుకాణం కోసం అనుమతికి రూ.30 వేలు లంచం తీసుకుంటుండా ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. అదేవిధంగా నల్గొండ జిల్లా చింతపల్లిలో విద్యుత్ శాఖ ఉద్యోగి వేణు బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు రూ.50 వేలు డిమాండ్ చేశాడు. తొలి విడతగా బాధి తుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటున్న క్రమంలో ఎసిబి అధికారులు వలపన్ని అతడిని పక్కా వ్యూహ ంతో అదుపులోకి తీసుకున్నారు.

# అన్నీ రకాల వడ్లకు రూ .500బోనస్ ఇవ్వాలని ధర్నా

**బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు రైతులు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్ వాడ అంబేద్కర్ చౌరస్తా లోబి ఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగం సమష్యాలు పరిష్కరించాలని, రైతులు పండి స్తున్న అన్నీ రకాల వడ్లకు 500రూ బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, గురువారం బాన్స్ వాడలో రైతు బందు జిల్లా అధ్యక్షులు డీ .అంజిరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం లో బోర్లం గ్రామం నుండి భారీగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నర్సింలు,మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దొడ్ల వెంకట్రాంరెడ్డి ,మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, బోర్లం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు ,బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పెట్లోళ్ల పర్వం రెడ్డి ,మండల బిఆర్ఎస్ కోశాధికారి మన్నె చిన్న సాయిలు,బోర్లం అంబేద్కర్ సంగం అధ్యక్షులు నల్లోళ్ల సాయిలు, బోర్లం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మమ్మాయి కాశీరం, జగ్గా ఆనంద్, మమ్మాయి లక్ష్మణ్, పూజం జీవన్, పుట్టి లక్ష్మణ్, మోచి గంగారాం, ఎన్. నర్సింలు, పోచయ్య, తోపాటు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పగటి పూట కుట్టే దోమలతో ప్రమాదం

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె పగటి పూట కుట్టే దోమల తో ప్రమాదం పొంచి ఉందని మండల వైద్యాధికారి నాగరాజు అన్నారు గురువారం మండల కేంద్రం తో పాటు నామావరం గ్రామం లో జాతీయ డెంగ్యూ డే సందర్భంగా వైద్య సిబ్బంది అశ కార్యకర్థలు ర్యాలీ నిర్వహించిన అనంతరం వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ సమాజంతో మమేకమై డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు మరియు అరోగ్య సిబ్బందికి సూచించారు. డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ ఇజాప్టై (టైగర్)దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా ( తొక పురుగులు) లేకుండా చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కమలమ్మ స్టాప్ నర్సు నాగమణి, శ్రీదేవి, అలివేలు జ్యోతి, విజయ శ్రీ, పద్మ, ఆశ కార్యకర్తలు లక్ష్మి నాగమణి జానకమ్మ ఆశ బేగం తదిరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై, జయప్రదం చేయాలని యజ్ఞాచార్య గోవర్ధనగిరి అనంత ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో బ్రహ్మోత్సవాలు మే 16 నుండి మే 23 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మే 19న శ్రీ శ్రీనివాస కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 18 మే 18న సాయంకాలం పట్టణంలోని బంగ్లాదేశ్ ఏరియా ఎల్లందు క్లబ్ లోని సింగరేణి ఏరియా జిఎం దంపతులు అయితు సవితా- మనోహర్ ల నివాసం నుండి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 16 నుండి మే 23 వరకు ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, యజ్ఞాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు, భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# హోర్డింగ్ కూలిన ప్రమాదం.. 16కు పెరిగిన మృతుల సంఖ్య



ముంబై లోని ఘాట్ కోపర్ వద్ద హోర్డింగ్ కుప్పకూలిన సంఘటనలో మృతుల సంఖ్య 16 కు చేరింది. శిథిలాలను తొలగిస్తుండగా బుధవారం రాత్రి మరో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. మృతులు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విశ్రాంత మేనేజర్ మనోజ్ చన్సోరియా(60) , ఆయన భార్య అనితా చన్సోరియా(59) గా పోలీసులు గుర్తించారు. సోమవారం సాయంత్రం ముంబై లోని పలు ప్రాంతాల్లో అకాల వర్షం , ఈదురుగాలులు బీభత్సం సృష్టించడంతో సుమారు 250 టన్నుల బరువు ఉన్న హోర్డింగ్ ఒక పెట్రోల్ పంప్‌పై కుప్పకూలిన సంఘటన తెలిసిందే. దాంతో దాని కింద దాదాపు 100 మంది చిక్కుకు పోయారు. వారిలో ఈ దంపతులు కూడా ఉన్నారు. ఆ శిథిలాలను తొలగిస్తోన్న తరుణంలో ఒక కారులో వీరి మృతదేహాలను గుర్తించినట్టు పోలీస్‌లు తెలిపారు. ముంబై ఏటీసీలో జనరల్ మేనేజర్ హోదాలో పనిచేసిన చన్సోరియా, రెండు నెలల క్రితమే పదవీ విరమణ చేశారు. తరువాత వారు నగరాన్ని వీడి జబల్‌పూర్‌కు తరలిపోయారు. వీసా నిమిత్తం కొద్ది రోజుల క్రితం వారు ఇక్కడకు వచ్చారని బంధువులు తెలిపారు. పని పూర్తి చేసుకొని జబల్‌పూర్ వెళ్తుండగా, పెట్రోల్ ఫిల్ చేసుకునేందుకు బంక్ వద్ద కారు ఆపిన సమయం లోనే మృత్యువు వారిని కబళించింది. అయితే రెండు రోజులుగా తల్లిదండ్రులు తన ఫోన్ ఎత్తక పోవడంతో అమెరికాలో ఉన్న వారి కుమారుడు ఆందోళనకు గురయ్యాడు. ఇక్కడ తన బంధువులను అప్రమత్తం చేయడంతో వారు మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. మనోజ్ ఆఖరి మొబైల్ లొకేషన్ చెడ్డానగర్ పెట్రోల్ పంప్ వద్ద అని తేలడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆ ప్రాంతంలో నిరీక్షించారు. తరువాత వీరి మృతదేహాలు బయటపడ్డాయి. అమెరికాలో ఉంటున్న వీరి కుమారుడు బుధవారం రాత్రి వచ్చి ఉంటాడని తెలుస్తోంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
17-05-2024



## ప్రశాంతంగా కొనసాగిన మండల సర్వసభ్య సమావేశం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ఎడపల్లి మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొండెంగల శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా కొనసాగింది. ఈ సమావేశానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీ,5గురు ఎంపిటిసిలు,ఆయా శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈసంధర్భంగా ఇంచార్జ్ మండల విద్యాశాఖాధికారి రామారావు మాట్లాడుతూ... ఇటీవల వెలువడిన 10వ తరగతి ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో 97 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థిలకు ఉన్నతమైన విద్యతో పాటు నాణ్యమైన మధ్యానా భోజనం వంటి అనేక సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమ్మా ఆదర్శ పాఠశాలల్లో భాగంగా 24 పాఠశాలలను ఎంపిక చేయబడ్డాయని, వీటికి గాను కోటి 38 లక్షల నిధులతో సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని, జూన్12 లోగా అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ పనులన్నీ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగనున్నాయని తెలిపారు. అనంతరం జానకంపేట్ నుండి మొస్రా వరకు ఉన్న బిటి రోడ్డు మార్గ మధ్యలో 3వంతెనల వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనికి ఎలాంటి చర్యలు చేపట్టారని కుర్ణపల్లి ఎంపీటీసీ రాంరెడ్డి ప్రశ్నించగా ఆర్ బి ఏఈ రఘు మాట్లాడుతూ... త్వరలోనే పనులు చేపట్టి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. అనంతరం పంచాయతీ రాజ్ ఏఈ లిఖిత మాట్లాడుతూ మొన్నటి వరకు ఎన్నికల కోడ్ ఉన్నందున పంచాయతీరాజ్ పరిధిలో జరుగుతున్నటువంటి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో ఎటువంటి పనులు జరగలేదని ఇప్పుడు మండలంలోని ఆయా గ్రామాల అభివృద్ధి పనులకు కొన్ని నిధులు మంజూర య్యాయని త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. నెహ్రూనగర్ గ్రామంలో మిషన్ భగీరథ నీరు సరఫరా సరిగ్గా లేదని ఒక్కరోజు సప్లై చేస్తే వారం రోజుల వరకు సప్లై లేదని ఎండాకాలంలో ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ గబ్బర్ సింగ్ ను ప్రశ్నించగా సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని గ్రామాలకు భగీరథ నీళ్లు వస్తున్నాయని చెబుతున్న అధికారులు మరెందుకు జీపీ లకు కరెంట్ బిల్లులు లక్షల్లో వస్తున్నాయని కుర్ణపల్లి ఎంపీటీసీ రాంరెడ్డి ప్రశ్నించారు. గ్రామాల్లో ఎప్పుడు పడితే అప్పుడు బోర్ మోటర్ల వాడకం వల్ల కరెంట్ బిల్లులు వస్తున్నాయని ఏఈ తెలిపారు. కుర్ణపల్లి గ్రామ శివారులో గుట్టలో ఉన్న అడవులకు నిప్పు పెట్టి కాల్చి వేస్తున్నారని కుర్ణపల్లి శివారులో అటవీ ప్రాంతంలో మూడు ప్రాంతాల్లో చెట్ల కలపను కాల్చి బొగ్గులుగా మారుస్తున్నారని దీనిపై అటవీశాఖ నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరించడం సబబుకాదని ఎంపీటీసీ రాంరెడ్డి ప్రశ్నించగా దీనిపై దృష్టి సారిస్తామని బీట్ ఆఫీసర్ తెలిపారు. పలు శాఖల అధికారులకు తమ గ్రామాల సమస్యలను సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ మల్కారెడ్డి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

### రూర్బన్ గోదాంపై రగడ...

మండలంలోని మంగల్ పహాడ్ గ్రామంలో రూర్బన్ పథకంలో భాగంగా నిర్మించిన గోదాం పై గ్రామస్తులకు, ఎడపల్లి సొసైటీకి మధ్య రగడ ప్రారంభమైంది. రూర్బన్ లో నిర్మించిన గోదాంను గ్రామ అవసరాలకు తమకే అప్పగించాలని గ్రామస్తులు కొడుతుంటే,మరోవైపు ఈ గోదాం సొసైటీ కి అప్పగించాలని కలెక్టర్ అదేశా లున్నాయని సొసైటీ చైర్మన్ మల్కారెడ్డి సర్వసభ్య సమావేశంలో సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. గతంలో గ్రామంలో పాత పంచాయతీ కార్యాలయం వద్ద సొసైటీ పేర ఉన్న గోదాంను గ్రామస్తులు తీసుకున్నారని, ప్రస్తుతం నిర్మించిన దానిని సైతం గ్రామస్తులు తమకు అప్పగించాలనడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. అయితే గ్రామ ప్రత్యేక అధికారి, సెక్రెటరీ లు సదరు గోదాంను ఎడపల్లి సొసైటీ కి అప్పగిస్తూ ధ్రువీకరణ పత్రం చైర్మన్ మల్కారెడ్డి కి అందజేశారు. దీనిపై మాజీ సర్పంచ్ హన్మాండ్లు,ఎంపిటిసి వనజ నాగరాజు,సురేష్, గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్, గుజరాత్ మ్యాచ్ వర్షార్పణం

### ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టిన సన్‌రైజర్స్



సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 17 సీజన్ ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. ఉప్పల్ స్టేడియంలో గురువారం గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్ వర్షార్పణం కావటంతో ఇరు జట్లు చెరో పాయింట్ పంచుకున్నాయి. గ్రూప్ దశలో 13 మ్యాచుల్లో ఏడు విజయాలు సహా 15 పాయింట్లు సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్-4లో చోటు పదిలం చేసుకుంది. గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌లో ఏకంగా టాప్-2పై కన్నేసి సన్‌రైజర్స్ హైదరాబాద్ బరిలోకి దిగనుంది. గుజరాత్ టైటాన్స్ గ్రూప్ దశలో చివరి రెండు మ్యాచులు వర్షార్పణంగా ముగిశాయి. అహ్మదాబాద్‌లో కోల్‌కత నైట్‌రైడర్స్‌తో మ్యాచ్ సైతం వర్షం కారణంగా రద్దు అయిన సంగతి తెలిసిందే. 14 మ్యాచల్లో ఐదు విజయాలతో గుజరాత్ టైటాన్స్ 12 పాయింట్లు సాధించింది. ఇందులో రెండు మ్యాచుల్లో గుజరాత్ టైటాన్స్ ప్రత్యర్థి జట్టుతో సమానంగా పాయింట్లు పంచుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ఆదివారం ఉప్పల్ స్టేడియంలోనే పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఇదే ప్రథమం : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో ఉప్పల్ స్టేడియంలో ఓ మ్యాచ్ రద్దు కావటం ఇదే ప్రథమం. 2008 ఐపీఎల్ సీజన్ నుంచి ఉప్పల్ స్టేడియంలో 78 మ్యాచులు జరిగాయి. అందులో 77 మ్యాచుల్లో ఫలితం తేలింది. కేవలం ఈ మ్యాచ్‌లోనే ఫలితం రాలేదు. కనీసం ఐదు ఓవర్ల మ్యాచ్ సాగేందుకు రాత్రి 10.56 గంటలు డెడ్‌లైన్. ఆ సమయానికి మ్యాచ్ ఆరంభం కావాలంటే కనీసం 10.15 నిమిషాలకు అంపైర్లు పిచ్‌ను పరిశీలించి టాస్ సమయం వెల్లడించాలి. కానీ 10.15 గంటల వరకు సైతం మైదానంలో వర్షం కురుస్తూనే ఉంది. దీంతో అంపైర్లు ఇరు జట్ల కెప్టెన్లతో చర్చించి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో కనీసం టాస్ కూడా పడకుండానే సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ రద్దు అయ్యింది.

అభిమాన సంద్రం : సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌కు సైతం ఉప్పల్ స్టేడియం నిండిపోయింది. మ్యాచ్‌ను వీక్షించేందుకు 33781 మంది అభిమానులు స్టేడియానికి వచ్చారు. అందులో సుమారు 20000 మంది వరకూ మ్యాచ్ రద్దు ప్రకటన వరకూ స్టేడియంలోనే ఓపిగ్గా ఎదురుచూశారు. గతంలో భారత్, ఆస్ట్రేలియా టీ20 మ్యాచ్ వర్షం పడకపోయినా తడి అవుట్‌ఫీల్డ్ కారణంగా రద్దు అయ్యింది. టైటాన్స్, సన్‌రైజర్స్ మ్యాచ్‌లో ఎడతెరపి లేని వర్షం కారణంగా ఆట సాధ్యపడలేదు.

# ఆదర్శ కమ్యూనిస్టు మాధవన్న

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



విప్లవోద్యమంలో ముఖ్య నాయకుడిగా ప్రజాసేవ చేసిన మాధవన్న ఆదర్శ కమ్యూనిస్టు అని, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా తొర్రురు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. గురువారం మాధవన్న 21వ వర్ధంతి సందర్భంగా నేడు తొర్రూర్ పూలే బొమ్మ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘననివాళులర్పించారు. అనంతరం వీరన్న మాట్లాడుతూ.... ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యంగా ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, పరిష్కరించడంలో ముందుండేవాడని అన్నారు. ఉన్నత విద్యావంతుడైన మాధవన్న నల్లగొండ జిల్లాలో పుట్టి, ఖమ్మంలో విప్లవోద్యమ పాఠాలు నేర్చుకొని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘ కాలం పని చేశారని గుర్తు చేశారు. ఏజెన్సీ, మైదాన ప్రాంతాలలో పాలకవర్గ పార్టీలు ప్రజలను భ్రమల్లో ముంచుతూ దేశ సంపదను సర్వం దోచి, పెట్టుబడిదారులకు దోచి పెడుతుంటే అడ్డుకునే వర్గ పోరాటాలు నిర్మించాల్సిన నేటి తరుణంలో మాధవన్న లాంటి కమ్యూనిస్టు నాయకుల స్ఫూర్తితో ప్రజలు చైతన్యవంతం కావాలని అన్నారు. కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విచ్ఛిన్నకర రాజకీయ దురుద్దేశ భావాలను తుదముట్టించడానికి ప్రజలు సిద్ధం కావాలన్నారు. భౌతిక శాస్త్రీయ లౌకిక విలువలను పెంపొందించే పోరాటాల వైపు రావాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షలాది ఎకరాల పోడును పేదలకు పంచిపెట్టిన విప్లవోద్యమంలో మాధవన్న ఇంకా అనేకమంది విప్లవ వీరుల అమూల్య త్యాగం ఉందని అన్నారు. నేటి యువత ఆ త్యాగదనుల స్ఫూర్తితో విప్లవోద్యమము దేశభక్తులుగా సామాజిక చైతన్యపరులుగా యువతరాన్ని మార్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కార్యదర్శి చింతా నవీన్, డివిజన్ నాయకులు ఇరుగు అనిల్, జక్కుల యాకయ్య, మధు, వెంకటయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ వాటర్ బోర్డు సభ్యుల బృందం పర్యటన

### దక్షణ భారత దేశంలో 7 ఉత్తమ జీపీలుగా ఎంపిక

### సెంట్రల్ వాటర్ బోర్డు సైంటిస్ట్ యం.యస్.గౌతమ్






టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఉపాధిహామీ పనుల్లో బాగంగా భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు, పాంపొండ్ ఏర్పాటు చేసుకొని నీటిని పొదుపు చేయడం వల్ల భూగర్భ జలాల అడుగంటకుండా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సెంట్రల్ వాటర్ బోర్డు సైంటిస్ట్ యం.యస్.గౌతమ్ తెలిపారు. దక్షిణ భారతదేశంలో 7 గ్రామాలు జాతీయ స్థాయి వాటర్ అవార్డులకు ఎంపిక అయినట్లు అందులో తెలంగాణ రాష్ట్రంలో 6 గ్రామాలు కాగా, మరొకటి ఆంధ్రప్రదేశ్ కు దక్కిందని తెలిపారు. అందులో భాగంగా గురువారం ఇల్లంద గ్రామంలో పర్యటించి ఉపాధి పనులను పరిశీలించారు. ముందుగా గ్రామైక్య సంఘాల మహిళలచే సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం పనులు, నీటి సంరక్షణ, వినియోగం ప్రయోజనాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ కౌసల్యాదేవి, తాసిల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఈఓ ధనలక్ష్మి, ఈజీఎస్ విభాగం అధికారులు రమేష్, సురేష్, నాగేష్, రాజు, సుధాకర్, సెర్ప్ సిబ్బంది వేణు, గోలి కొమరయ్య, ఎఫ్.ఏ.రేణుక, వివోల ప్రతినిధులు అనూష, భాను, శ్రావణి, రజిత, స్వప్న, వివోఏలు శోభ, స్రవంతి, పద్మావతి, రమ, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఏఏపై విపక్షాల అసత్య ప్రచారం : మోడీ



సీఏఏ అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం తొలి విడతలో 14 మందికి భారత పౌరసత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ చట్టానికి వ్యతిరేకంగా విపక్షాల వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందిస్తూ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై ధ్వజమెత్తారు. ఈ చట్టంపై ఆయా పార్టీలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఉత్తరప్రదేశ్‌తోపాటు దేశమంతటా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లోని అజంగఢ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ విపక్షాలపై ధ్వజమెత్తారు. “ దేశ విభజన, ఇతర కారణాలతో దేశంలో చాలా ఏళ్లుగా అనేక మంది శరణార్థులు జీవిస్తున్నారు. ఆ బాధితులకు కేంద్రం సీఏఏ ( పౌరసత్వం సవరణ చట్టం) ద్వారా పౌరసత్వం కల్పిస్తోంది. కానీ కాంగ్రెస్, ఎస్పీ ఈ చట్టంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నాయి. అధికారం సాధిస్తే సీఏఏను రద్దు చేయడానికి ఇండియా కూటమి యోచిస్తోంది. కానీ అది ఎన్నటికీ జరగదు. ఈ చట్టాన్ని తొలగించడం అసాధ్యం. వారంతా మోసగాళ్లు (ప్రతిపక్ష నేతలను ఉద్దేశిస్తూ ) మతోన్మాద మంటల్లో దేశం కాలిపోయేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు” అని మోడీ ప్రతిపక్షాలపై పరోక్షంగా తీవ్ర విమర్శలు చేశారు. సీఏఏ చట్టం ప్రకారం పాకిస్థాన్, బంగ్లాదేశం, అఫ్ఘానిస్థాన్ నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరమే భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనల్ని రూపొందించిన సంగతి తెలిసిందే. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

## ‘మునుగోడు’ కాంగ్రెస్ కార్యకర్తపై

# సొంత పార్టీ నాయకుడి అనుచరుల చే హత్యాయత్నం

### ఆసుపత్రిలో పొందుతున్న చికిత్స

టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ సొంత పార్టీకి చెందిన అచ్చం శీను అని కాంగ్రెస్ కార్యకర్తపై మారునాయుధాలతో గురువారం రాత్రి దాడి చేయడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రుడు చికిత్స పొందుతున్నాడు. దాడిలో తీవ్ర గాయాల పాలైన పల్చం శ్రీను అనే క్షతగాత్రుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ ఇన్చార్జి బాలు మహేందర్ అనే వ్యక్తితో గొడవ జరిగిందిని తెలిపారు. తను గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని తనను ఏదైనా ఒక వార్డ్ కు ఎన్నికల ఇంచార్జ్ గా నియమించమని చౌటుప్పల్ మున్సిపల్ ఇన్చార్జిగా ఉన్న బాల్ మహేందర్ తో అడుగగా , ఆతను అనుచితంగా వ్యాఖ్యలు చేయడంతో తమ ఇద్దరి మధ్య గొడవ జరిగిందని తెలిపాడు. మా ఇద్దరి మధ్య చోటు చేసుకున్న గొడవ మా ఇరువురి మధ్య మాట మాట పెరిగి అతను నాపై తన అనుచరులతో మారిన వాయిదాలను చేతబడి నిర్దాక్షిణ్యంగా దాడి చేశారని తెలిపాడు. గాయలతో ప్రాణాన్ని రక్షించుకొని బయటపడ్డ తనను నా స్నేహితులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని తెలిపాడు. అంతేగాక నాపై దాడి చేసిన బాలు మహేందర్ తనను చంపుతానని బెదిరించాడని తెలిపాడు. అంతేగాక నన్ను హత్య చేసిన మా నాయకుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాపాడుతాడని నేను అనగా బాలు మహేందర్ తనను హెచ్చరిస్తూ నిన్ను స్వయాన మా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చంపమన్నాడని నాపై దాడి చేసిన వ్యక్తి చెప్పాడని వివరించాడు. అంతేగాక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పి ఏ సతీష్ మా అన్నయ్యకు కాల్ చేసి, మీ తమ్ముడు అనవసరంగా రాజకీయం చేస్తున్నాడు. జాగ్రత్త ఆని బెదిరించాడని కన్నీరు మున్నీరు అవుతూ వివరించాడు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, బాలు మహేందర్ నన్ను చంపడానికి ప్రయత్నచేసే నడని తెలిపాడు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066